పింఛన్ల కోసం పండుటాకుల పడిగాపులు



ముసునూరు బ్యాంకులో బారులు తీరి నిల్చున్న పింఛన్‌దారులు

ముసునూరు: పింఛన్ల కోసం వృద్ధులు, దివ్యాంగుల పడిగాపులు చూస్తే కఠిన హృదయాలు సైతం ద్రవించక మానవు. జగనన్న నేతృత్వంలో ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారక ముందే గ్రామ వలంటీర్ల చేతుల మీదుగా ఠంఛన్‌గా పింఛన్లందుకునే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఈ నెల కూడా ఇబ్బందులు, నిరీక్షణ తప్పలేదు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నిమ్మగడ్డ రమేష్ పుణ్యమాని, ఎలక్షన్ కమిషన్ వలంటీర్లను పింఛన్ల పంపిణీ విధులను నుంచి తప్పించడంతో పింఛనుదారులకు మండుటెండల్లో పడిగాపులు అనివార్యంగా మారాయి. ఆధార్ అనుసంధానమై ఉన్న బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయగా, గురువారం సాయంత్రం వరకు పింఛన్‌దారులు తమ నగదు విత్‌డ్రా చేసుకునేందుకు బ్యాంకుల్లో బారులు తీరి, నానా తంటాలు పడ్డారు. వలంటీర్ వ్యవస్థను పునరుద్ధరించి, మా అవస్థలు తీర్చేందుకు మా బిడ్డ వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని వృద్ధులు, దివ్యాంగులు కోరుకుంటున్నారు.

చంద్రబాబుపై పింఛనుదారుల మండిపాటు

నూజివీడు: వలంటీర్ల వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల గడప వద్దకే వెళ్లి పింఛన్ నగదును అందజేస్తుంటే చూడలేక చంద్రబాబు అండ్ కో చేసిన దుర్మార్గపు పనులతో నేడు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మండుటెండలో బ్యాంకుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చంద్రబాబు అండ్ కోకు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పకుండా చెపుతామని పింఛన్‌దారులు హెచ్చరిస్తున్నారు.

పింఛన్ల కోసం కష్టాలు

చాట్రాయి: పింఛన్ల కోసం లబ్ధిదారులు అనేక కష్టాలు పడుతున్నారు. గత ఐదేళ్లుగా వలంటీర్లు ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారక ముందే ఇంటి ముందుకు వచ్చి అవ్వా, తాతలకు పింఛన్ ఇచ్చివెళ్లేవారు. ఎన్నికల నిబంధన అంటూ వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీని చంద్రబాబు అడ్డుకోవడంపై పింఛన్‌దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఆయా బ్యాంకుల వద్ద పెన్షన్ కోసం మండు టెండలో దూరం నుంచి వచ్చి నానా ఇబ్బందులు పడ్డామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని చనుబండ ఇండియన్ బ్యాంకులో పెన్షన్ దారులకు బ్యాంకు సిబ్బంది మజ్జిగ పంపిణీ చేశారు.



ఇంటికొచ్చి ఇస్తే చంద్రబాబుకు వచ్చే నష్టం ఏముంది

గతంలో వలంటీర్లు ఇంటికి వచ్చి ఉదయాన్నే పింఛన్ నగదు ఇచ్చేవారు. అలా ఇస్తుంటే చంద్రబాబుకు వచ్చే నష్టం ఏముందో పింఛన్‌దారులందరికీ చంద్రబాబు సమాధానం చెప్పాలి.

– కొప్పాక బుజ్జి, 12వ వార్డు, నూజివీడు



రెండు రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా

పింఛన్ డబ్బులు కోసం ఆటోకు రూ.100 ఇచ్చి రెండు రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా. శనివారం రమ్మని బ్యాంకు వాళ్లు చెబుతున్నారు. ఎండలో తిరగలేకపోతున్నా. ప్రజలు పచ్చగా ఉంటే చంద్రబాబు చూడలేడు.

– కడవకొల్లు వెంకాయమ్మ, గాంధీనగర్

వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

ముసునూరు: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ మళ్లీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సర్పంచ్ పిల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ నేతలు, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం రాత్రి వారు నియోజకవర్గ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు, లోక్‌సభ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌కు అత్యధిక మెజారిటీని అందించి, గెలిపించాలని చింతలవల్లి శివారు కొత్తూరులో ప్రచారం నిర్వహించారు. వలంటీర్ల, సచివాలయ వ్యవస్థల ద్వారా పేద ప్రజలను ఆదుకునే జగనన్న ప్రభుత్వమే మళ్లీ రావాలని కాంక్షిస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు సుగసాని శ్రీనివాసరావు, సచివాలయ కన్వీనర్లు తొర్లపాటి శ్రీనివాస్, దుప్పూరి లక్ష్మణరావు గ్రామానికి చెందిన పలువురు మాజీ వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే జగన్ అజెండా

ఇబ్రహీంపట్నం: సంక్షేమం, అభివృద్ధే అజెండాగా పాలన చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు సోదరుడు సర్నాల స్వామి, కుమార్తె భవానీ ఓటర్లకు కోరారు. తిరుపతిరావును గెలిపించాలని కోరుతూ గురువారం కొండపల్లి 7వ వార్డులో స్వామి, ఇబ్రహీంపట్నం ఫెర్రీలో భవానీ వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు. పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులైన కేశినేని నాని, తిరుపతిరావులకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు రాయపూడి వెంకటరావు, కోలకాని శ్రీనివాసరావు, నల్లమోతు సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కొండపల్లిలో సర్నాల నాగలక్ష్మి ప్రచారం



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు సతీమణి నాగలక్ష్మి కొండపల్లి 9వ వార్డులో గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. సంక్షేమ సారథిగా కరోనా సమయంలో సైతం ఇంటింటికీ సంక్షేమం అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కేశినేని నానిని, నాభర్త తిరుపతిరావును ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు మిక్కిలి శరభయ్య, కౌన్సిలర్లు గుంజా శ్రీనివాస్, కె.దుర్గా భవానీ, ఎంఏ బేగ్, ఆనంద్, చంటి పాల్గొన్నారు.

నేటి నుంచి హోం ఓటింగ్

నూజివీడు: నియోజకవర్గ వ్యాప్తంగా 85ఏళ్ల పైబడి ఉన్న వృద్ధులు, మంచంపై ఉన్న వికలాంగ ఓటర్లతో హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారి వై.భవానీశంకరి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గంలో 109 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోవడంతో వారితో ఓటింగ్ చేయించేందుకు సర్వం సిద్ధం చేశారు. నాలుగు మండలాలు, పట్టణంలోని హోం ఓటర్లతో ఓటు వేయించేందుకు ఐదు టీంలను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క టీంలో పీవో, ఓపీవో, సెక్టార్ అధికారి, సూక్ష్మ పరిశీలకులు, వీడియో గ్రాఫర్‌ను నియమించారు. హోం ఓటింగ్ నిర్వహించేటప్పుడు వీడియో తీయిస్తారు. ఈ టీంతో పాటు ఆయా అభ్యర్థుల పోలింగ్ ఏజంట్లు సైతం వెళ్లనున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల విధుల ఉత్తర్వులు అందిన వారందరూ తమ పోస్టల్ బ్యాలెట్‌ను ఈనెల 4, 5 తేదీల్లో ట్రిపుల్ ఐటీలో ఏర్పాటు చేయనున్న ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద అందజేయవచ్చని పేర్కొన్నారు.

బాబా మందిర వార్షికోత్సవం

చెక్కపల్లి(ముసునూరు): భక్తి శ్రద్ధలతో వైభవంగా బాబా మందిర వార్షికోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని చెక్కపల్లి గ్రామంలో గురువారం షిర్డీ సాయి బాబా మందిర 8 వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాబా వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నూజివీడులో ఖాళీ అవుతున్న టీడీపీ

పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ శ్రేణులు



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో చంటినాయన తదితరులు

నూజివీడు: పట్టణంలో టీడీపీ ఖాళీ అవుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమాభివృద్ధి పాలనకు ఆకర్షితులవడంతో పాటు మాట ఇస్తే మడమ తిప్పడన్న విశ్వసనీయత జగన్‌మోహన్‌రెడ్డిపై ఉండటంతో టీడీపీ, జనసేనల నుంచి రోజురోజుకూ వైఎస్సార్ సీపీలోకి చేరికలు ఉధృతంగా సాగుతున్నాయి. పట్టణంలోని కొత్తపేటకు చెందిన రజక సంఘం నాయకులతో పాటు 20 కుటుంబాలు ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు తనయుడు మేకా వేణుగోపాల అప్పారావు (చంటి నాయన) సమక్షంలో గురువారం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ చంటి నాయన వైఎస్సార్ సీపీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మిరంపల్లి సత్యన్నారాయణ, మోతే రంగయ్య, యడవల్లి దుర్గానాగేశ్వరరావు, మిరంపల్లి సురేష్, మోతే బుజ్జి, రేగళ్ల రాము, వడ్లపూడి వెంకటేశ్వరరావు, ఉప్పలూరి అమరయ్య, సిద్ధూ, నీలాపు శ్రీనివాసరావు, గుడికందుల నాగరాజుతో పాటు పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బసవా వినయ్, తవిడిశెట్టి అశోక్, పడాల రవికిరణ్ పాల్గొన్నారు. 15వ వార్డుకు చెందిన బోడపుర్తి ఏసుపాదం, అల్లం రాజేష్, చార్ల చిన్నారావు, పెండ్ర ఏసుబాబు, సిరిగిరి మహేష్, పెండ్ర ప్రసాద్ టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరగా చంటినాయన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు హరికోటి ప్రసాద్ పాల్గొన్నారు.

మోసం, కుట్రకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు



వట్టిగుడిపాడులో ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి సునీల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

ఆగిరిపల్లి: వైఎస్ జగన్ అంటే నమ్మకమని, చంద్రబాబు అంటే మోసం, కుట్రకు బ్రాండ్ అంబాసిడర్ అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకటప్రతాప్ అప్పారావు, ఏలూరు ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్ యాదవ్ అన్నారు. మండలంలోని వట్టిగుడిపాడు, ఈదులగూడెం, కలటూరులో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా మేకా ప్రతాప్ అప్పారావును గెలిపించాలని కోరారు. ఈదులగూడెంలో క్రేన్ సహాయంతో భారీ గజమాలను పీఏసీఎస్ అధ్యక్షుడు ఈలప్రోలు సుబ్బయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రతాప్ అప్పారావు, ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్‌యాదవ్‌లకు వేసి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల అనూష, జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, సర్పంచులు యలమర్తి కిరణ్మయి, రాఘవరపు సురేష్, ఎంపీటీసీ సభ్యులు వనమా ఏసు, నండూరు భాస్కర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మేకా వెంకటమోహనగోపాల అప్పారావు

నూజివీడు: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు సోదరుడు మేకా వెంకట మోహన గోపాల అప్పారావు అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో గురువారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీలతో ఒరిగేదేమీ లేదని, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ఐదేళ్లలో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశారని చెప్పారు. పట్టణంలో డ్రైనేజీల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రూ.16 కోట్లను మంజూరు చేశారన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నూతన భవనాలను నిర్మించామని, ఏరియా ఆసుపత్రిలో రూ.21.15 కోట్లతో నూతన భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. పట్టణానికి మైలవరం రోడ్డు నుంచి విస్సన్నపేట రోడ్డు వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 కోట్లను మంజూరు చేసిందన్నారు. రూ.33 కోట్లతో నూజివీడు–విజయవాడ రోడ్డును విస్తరించి అభివృద్ధి చేశామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, మాజీ కౌన్సిలర్ రామెళ్ల రంగారావు పాల్గొన్నారు.

మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు



కేతనకొండలో ప్రచారం చేస్తున్న జ్యేష్ఠ రమేష్‌బాబు

ఇబ్రహీంపట్నం: మాయమాటలు, అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేయడంలో టీడీపీ అధినేత చంద్రబాబు దిట్ట అని మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు అన్నారు. మైలవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ కొటికలపూడి, కేతనకొండ, మూలపాడు గ్రామాల్లో జెడ్పీటీసీ అమర్లపూడి కీర్తి సౌజన్యతో కలిసి పర్యటించారు. టీడీపీ మేనిఫెస్టోను ప్రజలే కాకుండా ఎన్‌డీఏ భాగస్వామ్య పార్టీలు కూడా నమ్మడం లేదన్నారు. స్థానిక టీడీపీ అభ్యర్థి వసంత వెంకటకృష్ణప్రసాద్ ఆయన చేతుల మీదుగా చేసిన అభివృద్ధి మరిచి మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. సామాన్యుడైన సర్నాల తిరుపతిరావును గెలిపించేందుకు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మండల కన్వీనర్ బొంత సాంబశివరావు, దుర్గగుడి కమిటీ సభ్యుడు చింకా శ్రీనివాసరావు, సర్పంచులు రెంటపల్లి నాగరాజు, నళిని ఆశాలత, పఠాన్‌నాగుల్ మీరా, సయ్యద్ జానీ, మాజీ ఎంపీటీసీలు ఉద్దండు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil) No: 536 of 2011 (Public Interest foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate : **TIRAPATHIRAO SARNALA** Son of **S. CHINNA JAMALAIAH, Aged 39 years,** resident **of 14-96, Mylavaram Village, Mylavaram Mandal, NTR Distract, A.P – 521230**

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
Name of Election : **Legislative Assembly**
Name of Constituency : **82 - Mylavaram Assembly Constituency**

I, **TIRAPATHIRAO SARNALA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal Cases

S.L No	Name of the Court	Case No. and Dated	Status of Cases	Section(s) of Acts Concerned and Acts Brief description of offence
1	**Judicial First Class Magistrate at Mylavaram**	**Crime No : 220/2023 Mylavaram P.S**	**The charge sheet was not filed pending at Mylavaram P.S**	**U/s 323, 324, 506 R/w 34 IPC** **Accused along with other persons beat with hands and legs indiscriminately beat the complainant with stone at his head then received the bleeding head injury and threatened with dire consequences with criminal intimidation**
2	**Judicial First Class Magistrate at Mylavaram**	**C.C No : 217/2019 Mylavaram P.S**	**Await summons of Accused posted for 29.11.2024**	**U/s 171 (H) 188 R/w 34 IPC and Sec.3&4 of A.P Prevention of Disfigurement of Open Places and Prohibition of Obscene Objectionable posters and advertisement Act 1997** **The Accused Violated election code and sec.144 Cr.P.C. Accused tight with YSRCP Party Flags & Pasted Posters form Helipad to LBRCE College with any Permission from Election Commission or Police Department**

(B) Details about Cases of conviction for criminal offences

S.L No	Name of the Court & Date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	**Maximum Punishment Imposed**
1	**NOT APPLICABLE**	**NOT APPLICABLE**	**NOT APPLICABLE**

Sd/- (**TIRAPATHIRAO SARNALA**)
82 – Mylavaram Assembly Constituency

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil) No: 536 of 2011 (Public Interest foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate : **ANIL KUMAR POLAKAMPALLI** Son of **GOPALA RAO POLAKAMPALLI,** Aged **58** years, resident of **15-177, Alaikhya Asramam Road, Mylavaram Village, Mylavaram Mandal, NTR District - 521230**

Name of political party : **JATIYA JANA SENA PARTY**

Name of Election : **Legislative Assembly**

Name of Constituency : **82 - Mylavaram Assembly Constituency**

I, **ANIL KUMAR POLAKAMPALLI** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal Cases

S.L No	Name of the Court	Case No. and Dated	Status of Cases	Section(s) of Acts Concerned and Acts Brief description of offence
1	**NOT APPLICABLE**	**NOT APPLICABLE**	**NOT APPLICABLE**	**NOT APPLICABLE**

(B) Details about Cases of conviction for criminal offences

S.L No	**Name of the Court & Date(s) of order(s)**	**Description of offence(s) & punishment imposed**	**Maximum Punishment Imposed**
1	**Judicial First Class Magistrate at Mylavaram & 26-09-2023**	**C.C No : 592/2012 U/s 149, 188, 341 of IPC** **Convicted by imposing fine of Rs.700/- U/s.255 (2) Cr.P.C on the charge of violation of law and order in protest of behalf off political party and abstract the traffic at Mylavaram Main Road.**	**Convicted by imposing fine of Rs.700/-**
2	**Judicial First Class Magistrate at Mylavaram & 26-06-2022**	**C.C No : 501/2012 U/s 143, 188, 341 of IPC** **Convicted by imposing fine of Rs.1500/- each accused In Mega Lock adult on the charge of that on 27.05.2012 21.00hrs at lakkireddy balireddy Engineering College the YSR Congress Party activists**	**Convicted by imposing fine of Rs.1500/-**
		formed unlawful Assembly through the Prohibitory orders u/s 144Cr.P.C is promulgat in the Mylavaram Circle, organised rasta Roko in front of Lakkireddy balireddy college Engineering of Mylavaram on N.H.- 221 and restrained the vehicular traffic on the road from 09.00 PM. to 09.30PM.	

Sd/- (**ANIL KUMAR POLAKAMPALLI**)
82 – Mylavaram Assembly Constituency

పెన్షన్ కోసం పాట్లు


జి.కొండూరు సెంట్రల్ బ్యాంకు వద్ద బారులు తీరిన పెన్షనర్లు


ఇబ్రహీంపట్నం స్టేట్ బ్యాంక్‌లో పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులు


తిరువూరు బ్యాంకులో పెన్షనర్ల రద్దీ

తిరువూరు/ఇబ్రహీంపట్నం/జి.కొండూరు: సామాజిక పింఛన్లు మే నెలలో సకాలంలో అందక లబ్ధిదారులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. ప్రభుత్వం మే నెల ఒకటో తేదీనే పెన్షన్ల సొమ్మును బ్యాంకుల్లో జమ చేసినప్పటికీ మే డే సెలవు కావడంతో పింఛన్లు ఇచ్చేవారు లేరు. గురువారం ఉదయం పింఛన్‌దారులు వివిధ బ్యాంకుల వద్ద పడిగాపులు పడ్డారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల బాధలు వర్ణనాతీతం. అసలు బ్యాంక్‌లో జమ అయ్యాయో లేదో తెలియక అనేక మంది ఇబ్బందులు పడ్డారు. పింఛన్ తీసుకునేందుకు విత్‌డ్రా స్లిప్ రాయడం రాని అనేకమంది దళారులను ఆశ్రయించి రూ.100 వరకు చెల్లించుకున్నారు. తిరువూరులో కొద్దిమంది పెన్షనర్లకు మాత్రమే సచివాలయ సిబ్బంది ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇళ్లకు వెళ్లి సొమ్ము అందజేయగా, మిగిలిన పెన్షనర్ల పరిస్థితి గందరగోళంగా మారింది.

తిరువూరు నియోజకవర్గంలో 49 వేల మంది పెన్షనర్లు ఉండగా, 5,600 మందికి మాత్రమే ఇళ్ల వద్ద పెన్షన్లు పంపిణీ చేశారు. టీడీపీ నాయకుల కుట్రతో గత నెల నుంచి పింఛన్ల పంపిణీకి వలంటీర్లు దూరంగా ఉన్నారు. వలంటీర్లు తెల్లవారు జామున ఇంటికొచ్చి వేలిముద్రతో డబ్బులు ఇచ్చేవారు. ఐదేళ్లలో మాకు ఎటువంటి ఇబ్బందులు రాలేదు.. టీడీపీ నాయకుల తీరుతో రెండు నెలలుగా అవస్థలు పడుతున్నామని లబ్ధిదారులు వాపోయారు. చంద్రబాబు నిర్వాకంపై శాపనార్థాలు పెట్టారు.

మోసం చేయడమే చంద్రబాబు నైజం

- ఓటమి భయంతోనే కూటమి మేనిఫెస్టోలో అమలుకాని హామీలు
- వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు

గంపలగూడెం: చంద్రబాబుకు ప్రజలను మోసం చేయడమే తెలుసు తప్ప మేనిఫెస్టోలో హామీలను నెరవేర్చిన దాఖలాలు గతంలో లేవని, ఇప్పుడు కూడా ఓటమి భయంతోనే ఆయన ప్రజలను మభ్యపెట్టేవిధంగా అమలుకు సాధ్యం కాని హామీలను గుప్పిస్తూ జనసేనతో కలిసి మేనిఫెస్టో విడుదల చేశారని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. మండల పరిధి తోటమూల, పెద్దకొమిర, గోసవీడు, సత్యాలపాడు, మేడూరు గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అభిమానులు, గ్రామస్తులు, నాయకులు పూలవర్షంతో, డప్పులతో స్వామిదాసుకు స్వాగతం పలికారు. తోటమూల వై–జంక్షన్‌లో గజమాలతో ఆయనకు స్వాగతం పలికి అభిమానం చాటుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు జై జగన్ నినాదాలు చేస్తూ వెంటరాగా ప్రచార రథంపై ఆయా ప్రధాన వీధుల్లో ప్రచారం కొనసాగించారు. పలుచోట్ల వాహనం దిగి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల్లో పార్టీ గెలుపు ఎంత అవసరమో స్వామిదాసు ఓటర్లకు వివరించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు తమ ఓటు ఫ్యాన్ గుర్తుకే నంటూ సంతోషంతో చెపుతూ స్వామిదాసు ఎదుట తమ అభిమానాన్ని చాటుకున్నారు. చంద్రబాబు మేనిఫెస్టోపై ఉద్యోగులు, ఆర్థికవేత్తల్లో సైతం సందిగ్ధత నెలకొందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 99 శాతం మేనిఫెస్టోను గడచిన ఐదేళ్లలో అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో పింఛన్ల పంపిణీలో తెలుగుదేశం పార్టీ వైఖరి కారణంగా వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారు ఝాము నుంచే వలంటీర్ల ద్వారా చిరునవ్వుతో పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు ప్రస్తుతం బ్యాంక్‌ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎవరు ప్రజల మనిషో తెలుసుకుని ప్రజలు ఓటు వేయాల్సి ఉందన్నారు. జెడ్పీటీసీ కె. శామ్యూల్, నాయకులు వై. చిన్నరామిరెడ్డి, ఇడుపులపాటి రాంబాబు, కోట లక్ష్మీనారాయణ, బరింకెల అంజయ్య, అనుమోలు కృష్ణారావు, గొరసాని భాస్కర్‌రెడ్డి, తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, సానికొమ్ము గోపాల్‌రెడ్డి, బి. కోటిరెడ్డి, కందిమళ్ల ప్రశాంత్, కొత్తపల్లి వెంకటరత్నం, వెన్నపూస గోవర్ధన్‌రెడ్డి, వెదురు లింగమ్మ, నల్లగట్ల బాబు, ముత్యాల రామకృష్ణ, బరిగెల రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ నర్సారెడ్డి, జి. చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


తోటమూలలో ప్రచారం నిర్వహిస్తున్న స్వామిదాసు, నాయకులు

నేడు తిరువూరులో స్వామిదాసు ప్రచారం

తిరువూరు: వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు తిరువూరు పట్టణంలోని 10, 11 వార్డుల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ తెలిపారు. ఉదయం 6 గంటలకు వార్డు కౌన్సిలర్ తంగిరాల వెంకటరెడ్డి నివాసం నుంచి ప్రచార కార్యక్రమం ప్రారంభమవుతుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

నేడు సర్నాల ప్రచారం

రెడ్డిగూడెం: వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు తెలిపారు. ఉదయం 7 గంటలకు అన్నేరావుపేట, 9 గంటలకు శ్రీరామపురం, 11 గంటలకు ముచ్చినపల్లి, సాయంత్రం 4 గంటలకు కూనపరాజుపర్వ, సాయంత్రం 7 గంటలకు మద్దులపర్వ గ్రామాల్లో ప్రచారం చేస్తారని చెప్పారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

సంక్షేమం, అభివృద్ధే జగన్ అజెండా



ఇబ్రహీంపట్నం: సంక్షేమం, అభివృద్ధే అజెండాగా పాలన చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు సోదరుడు సర్నాల స్వామి, కుమార్తె భవానీ ఓటర్లకు కోరారు. తిరుపతిరావును గెలిపించాలని కోరుతూ గురువారం కొండపల్లి 7వ వార్డులో స్వామి, ఇబ్రహీంపట్నం ఫెర్రీలో భవానీ వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు. పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులైన కేశినేని నాని, తిరుపతిరావులకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు రాయపూడి వెంకటరావు, కోలకాని శ్రీనివాసరావు, నల్లమోతు సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కొండపల్లిలో సర్నాల నాగలక్ష్మి ప్రచారం



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు సతీమణి నాగలక్ష్మి కోరారు. కొండపల్లి 9వ వార్డులో గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. సంక్షేమ సారథిగా కరోనా సమయంలో సైతం ఇంటింటికీ సంక్షేమం అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కేశినేని నానిని, నాభర్త తిరుపతిరావును ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు మిక్కిలి శరభయ్య, కౌన్సిలర్లు గుంజా శ్రీనివాస్, కె.దుర్గాభవానీ, ఎంఏ బేగ్, ఆనంద్, చంటి పాల్గొన్నారు.

మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు

ఇబ్రహీంపట్నం: మాయమాటలు, అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేయడంలో టీడీపీ అధినేత చంద్రబాబు దిట్ట అని మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు అన్నారు. మైలవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ కొటికలపూడి, కేతనకొండ, మూలపాడు గ్రామాల్లో జెడ్పీటీసీ అమర్లపూడి కీర్తి సౌజన్యతో కలిసి పర్యటించారు. టీడీపీ మేనిఫెస్టోను ప్రజలే కాకుండా ఎన్‌డీఏ భాగస్వామ్య పార్టీలు కూడా నమ్మడం లేదన్నారు. స్థానిక టీడీపీ అభ్యర్థి వసంత వెంకటకృష్ణప్రసాద్ ఆయన చేతుల మీదుగా చేసిన అభివృద్ధి మరిచి మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. సామాన్యుడైన సర్నాల తిరుపతిరావును గెలిపించేందుకు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మండల కన్వీనర్ బొంత సాంబశివరావు, దుర్గగుడి కమిటీ సభ్యుడు చింకా శ్రీనివాసరావు, సర్పంచులు రెంటపల్లి నాగరాజు, నళిని ఆశాలత, పఠాన్‌నాగుల్ మీరా, సయ్యద్ జానీ, మాజీ ఎంపీటీసీలు ఉద్ధండు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.


కేతనకొండలో ప్రచారం చేస్తున్న జ్యేష్ఠ రమేష్‌బాబు

జనరంజక పాలనకు ఓట్లు వేద్దాం

రెడ్డిగూడెం: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే జనరంజక పాలన సాధ్యమని మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు తనయుడు సర్నాల మణికంఠ అన్నారు. రెడ్డిగూడెంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డితో కలిసి గురువారం ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ జనరంజక పాలన అందించిన వైఎస్ జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎమ్మెల్యేగా సర్నాల తిరుపతిరావుకు, ఎంపీగా కేశినేని నానికి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.


రెడ్డిగూడెంలో ప్రచారం చేస్తున్న మణికంఠ

వైఎస్సార్ సీపీలో చేరికలు

మైలవరం: వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. మైలవరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని జూపూడి గ్రామానికి చెందిన 10 కుటుంబాల యువత సర్నాల తిరుపతిరావు సమక్షంలో గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో జంగా అర్జున్‌రావు, బి. రాజారావు, కొలకాని సుబ్బారావు, గోపాలరావు, ఆర్. వెంకటేశ్వరరావు, జంగా గోపాలకృష్ణ, బి. విజయకుమార్, కె. చంటిబాబు, అభిషేక్, ఎం. ఓబులేష్, దగ్గుల నరేష్, వినోద్, సంకూరి రామయ్య తదితరులు ఉన్నారు.

టీడీపీ నుంచి 20 కుటుంబాలు చేరిక..

ఇబ్రహీంపట్నం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై టీడీపీకి చెందిన పలువురు ఇబ్రహీంపట్నం దుర్గాకాలనీలో మాజీ వార్డు సభ్యుడు రాయపూడి వెంకటరావు ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మైలవరం నియోజకవర్గ పరిశీలకుడు కర్ర హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు కుమారుడు సర్నాల మణికంఠ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తొలుత కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి, నాయకులు మేడపాటి నాగిరెడ్డి, శరభయ్య, పండు, ప్రసన్నబోసు, చిన్నయ్య, కె.శ్రీనివాసరావు, మధుబాబు, వెంకటరత్నం పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో సర్నాల తిరుపతిరావు


ఇబ్రహీంపట్నం దుర్గాకాలనీలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో నాయకులు

మండల యువతతో ఆత్మీయ సమావేశం

రెడ్డిగూడెం: అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని ఐటీ వింగ్ సభ్యుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. రెడ్డిగూడెం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం వైఎస్సార్ సీపీ మండల యువత ఆత్మీయ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలు, పోర్టులు ఇవన్నీ అభివృద్ధిలో భాగమేనని చెప్పారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలు తిప్పికొడుతూ మరింత కష్టపడి పనిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, ఎంపీ అభ్యర్థి కేశినేని నానిని గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బలగాని తిరుపతిరావు, పలు విభాగాల నాయకులు పాల్గొన్నారు.